నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 30 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 30, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 8


# ఆన్‌లైన్ గేమ్స్‌తో ఆగం

జూదంతో గుల్లవుతున్న జేబులు

అడిక్ట్‌తో లక్షల రూపాయలు స్వాహా

డబ్బులు పోయాక మనస్తాపంతో ఆందోళన

ఇటీవల ఓ వ్యక్తి సెల్ఫీ వీడియోతో కలకలం

## ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న యువత

4లో..



భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామానికి చెందిన చెరుకూరి ప్రసాద్ ఆన్‌లైన్ గేమ్స్‌కు అడిక్ట్ అయ్యాడు. బిజినెస్ కోసం అత్తగారిచ్చిన ఎకరం భూమిని రూ.32 లక్షలకు అమ్మాడు. ఆ డబ్బులతో అత్యాశకు పోయి ఆన్‌లైన్ గేమ్ ఆడాడు. తొలుత రూ.5లక్షల వరకు పోగొట్టుకున్నాడు. తన వద్ద ఉన్న మరో రూ.17లక్షలతో ఓపెన్ ప్లాట్ కొని.. ఆ తర్వాత ప్లాట్ పేపర్లు తాకట్టు పెట్టి రూ.15లక్షల అప్పు తెచ్చాడు. ఆ డబ్బంతా ఆన్‌లైన్ గేమ్‌లో పోవడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు సెల్ఫీ వీడియో తీసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లాడు. రెండు రోజుల తర్వాత తిరిగి ఇంటికి చేరడంతో కథ సుఖాంతమైంది. ఇదీ ఇటీవల బయటకు వచ్చిన కేసు. బహిర్గతం కాని ఇలాంటి కేసులు మరెన్నో ఉన్నాయి.

ఆన్‌లైన్ గేమ్స్‌తో జనం ఆగమవుతున్నారు. విద్యార్థుల నుంచి పెద్దల వరకు పైసలు పోగొట్టుకుంటూ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. గేమ్‌లకు బానిసవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి మరీ గేమ్స్ ఆడుతూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. డబ్బులు పోయాక ఏం చేయలేక మనస్తాపానికి గురై ఆగమాగం చేస్తున్నారు. కరోనా తర్వాత చిన్నా, పెద్ద స్మార్ట్‌ఫోన్‌ను విపరీతంగా ఉపయోగిస్తున్నారు. కాలక్షేపం పేరుతో యాప్స్‌ను వాడుతున్నారు. ఇదే క్రమంలో ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారు. చిన్న పిల్లలు తెలియక బాధితులు అవుతుండగా, పెద్దలు మాత్రం డబ్బుల అత్యాశతో ఈ జూదంలోకి దిగుతున్నారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ)

# రెండో రోజు 20,475 దరఖాస్తులు

■ పలుచోట్ల దరఖాస్తుల కొరత ■ ఇబ్బంది పడ్డ జనం



భువనగిరి మండలం రాయగిరిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. రెండో రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 72 గ్రామసభలు నిర్వహించగా 20,475 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమం సజావుగా జరిగేలా చూశారు. కొన్నిచోట్ల దరఖాస్తు ఫారాలు సరిపడా అందకపోవడంతో జిరాక్స్ సెంటర్లలో కొనాల్సి వస్తున్నది. ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అవగాహన కల్పించిన తర్వాత సభలు నిర్వహిస్తే ఏ సమస్యా ఉండదని చెబుతున్నారు.

– భువనగిరి అర్బన్, డిసెంబర్ 29



యాదగిరి గుట్టలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎన్‌డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

2లో..

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త జనానికి అండగా నిలువాలి

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

# ఒకే అప్లికేషన్‌తో అన్ని పథకాలకు దరఖాస్తు

- ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి
- ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ అధికారి ఆర్‌వీ కర్ణన్

8లో..



సూర్యాపేటలో ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి ఆర్‌వీ కర్ణన్



నాగారం మండలం ప్రగతినగర్ వద్ద ప్రవహిస్తున్న కాళేశ్వరం జలాలు(ఫైల్)

# యాసంగి సాగుకు కాళేశ్వరం జలాలు

జనవరి 8నుంచి మార్చి 30 వరకు నీటి విడుదల

వారబందీ పద్ధతిలో ఆరు విడుతల్లో 48 రోజులు

షెడ్యూల్ విడుదల చేసిన నీటి పారుదల శాఖ

ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారుల సూచన

5లో..

యాసంగి పంటల సాగు కోసం కాళేశ్వరం జలాలను వారబందీ పద్ధతిలో విడుదల చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో జనవరి 8నుంచి మార్చి 30వ తేదీ వరకు కొనసాగే నీటి విడుదల షెడ్యూల్‌ను శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడించారు. రోజుకు 4వేల క్యూసెక్కుల చొప్పున 6 విడుతల్లో 48రోజులు నీటి విడుదల చేయనున్నారు. ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. గతేడాది యాసంగి సాగుకు ప్రభుత్వం జనవరి 8నుంచి ఏప్రిల్ 15వరకు 56రోజులపాటు సాగునీరు అందించింది.

– తిరుమలగిరి, డిసెంబర్ 29